పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

గోపాల్‌పేట : అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

గోపాల్‌పేట/రేవల్లి, ఫిబ్రవరి 12 : ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో అందజేయనున్నట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఆయన గోపాల్‌పేట, ఏదుల మండలాల్లోని ఆయా గ్రామాల్లో ప ర్యటించారు. ఆయా గ్రామాల్లో నిర్మించ త లపెట్టిన బీటీ రహదారుల నిర్మాణాలు, ఎ స్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో దళితవాడల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు ఆ యన భూమి పూజ, శంకుస్థాపన చేశారు. అదేవిధంగా బాధితులు, లబ్ధిదారులకు సీఎం సహాయనిధి, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా రేవల్లి మండలంలోని కేశంపేట, తల్పునూర్, నాగపూర్, బండరావిపాకుల, శానాయిపల్లి, చీర్కపల్లి, చెన్నారం, గొల్లపల్లి, గ్రామాల్లో సీసీ రోడ్డు, మురుగు కాల్వల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ.93లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. అలాగే లబ్ధిదారులు, బాధితులకు మంజూరైన సీఎం సహాయనిధి, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రతివిద్యార్థి పూర్తి సమాచారం

ఆపార్ ఐడీలో నమోదు చేయాలి

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 12 : ప్రతివిద్యార్థి పూర్తి సమాచారం ఆపార్ ఐడీలో నమోదు చేయాలని ఎంఈవో అమీర్‌పాషా తెలిపారు. ఎర్రవల్లి మండలంలోని పాఠశాలల్లో నూతన జాతీయ విద్యావిధానంలో భాగంగా ప్రతి విద్యార్థికి తన విద్యార్హతలతోపాటు పాఠశాల వివరాలు ఒకే కార్డులో నమోదు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం శాశ్వత నెంబర్ ఆపార్ ఐడీ(ఆటోమెటిక్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రేషన్)గుర్తింపు కార్డును ప్రవేశపెట్టింది. అందులో భాగంగా ఎంఈవో అమీర్‌పాషా ఆదేశాల మేరకు ఎంఐఎస్ సిబ్బంది ఖాజా, శ్రీనివాసులు కలిసి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆపార్ ఐడీ జనరేట్ చేయించి, ఆపార్ ఐడీ వివరాలు ఏ విధంగా నమోదు చేయాల్లో ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఇప్పటి వరకు ఎర్రవల్లి మండలంలో 20.92 శాతం, ఇటిక్యాల మండలంలో 23.05శాతం విద్యార్థులు ఆపార్ ఐడీలు నమోదు చేయించినట్లు ఎంఈవో తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- జిల్లా న్యాయ సేవ అభికార సంస్థ కార్యదర్శి రజని

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రజని

గోపాల్‌పేట, ఫిబ్రవరి 12 : అన్ని రకాల మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రజిని అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాలతో కలిగే నష్టాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆమె ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మారకద్రవ్యాలకు అలవాటు పడి యువత వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. మారకద్రవ్యాలు మన పరిసరాల్లోకి రాకుండా, వాటి బారిన యువత పడుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణయ్య, మెడికల్ ప్రోగ్రామింగ్ అధికారి మంజుల, సఖీ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ కవిత, హెచ్ఎం రాందేవ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్తీ మద్యాన్ని అరికట్టాలి

గద్వాలఅర్బన్, ఫిబ్రవరి 12 : నడిగడ్డలో కల్తీ మద్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి, పీడీఎస్‌యూ నాయకులు బుధవారం ఎక్సైజ్ అధికారిణి రాధికకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా నకిలీ మద్యం తాగి ప్రజలు నేలకొరిగి పోతున్నారని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కార్తీక్, హలీంపాషా, ధానయ్య, అంజి ఉన్నారు.

ముగిసిన సీఎం కప్ పోటీలు

ధరూరు, డిసెంబర్ 12 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సీఎం కప్ పోటీలు విజయవంతంగా నిర్వహించినట్లు పీడీ శ్రీనివాసులు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, పాటల పోటీలను నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగిన పోటీల్లో వాలీబాల్ ఉమెన్స్ మొదటి బహుమతి ధరూరు, రెండో బహుమతి ఉప్పేరు విద్యార్థులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో రవీంద్రబాబు, జీహెచ్ఎం ప్రతాపరెడ్డి, ఎంపీడీవో మంజుల, పీడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT : MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 345 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD) PVT. LTD., Makthal Branch, Represented by its Legal Officer Sri M.Srinaiah.
...DISPUTANT
AND
D.Raghuram Goud & Others ...OPPONENTS No: 1 to 4
NOTICE
1. D.Raghuram Goud, S/o: D. Narsimulu, Age: 41 years, Occ: Artisan Gr-II at 33/11 KV SS Maganoor TSSPDCL Narayanpet, Emp: 05107721, R/o: H.No: 1-58, Maganoor, Makthal, Narayanpet Dist., Ph: 9553428016, Pin: 509208.
2. B.Laxmaiah, S/o: Chinna Venkatanna, Age: 45 years, Occ: LM/OP/ Maganoor at TSSPDCL Narayanpet, Emp: 01075305, R/o: H.No: 1-2, Narsingapur, Konnur, Kothakota, Wanaparthy Dist., Ph: 7569572645, Pin: 509110.
3. Y.Kiran kumar, S/o: Y.Thirupathaiah, Age: 36 years, Occ: IT Returns Surety, R/o: H.No: 2-33, Wadwat, Maganoor, Makthal, Narayanpet Dist., Ph: 7013161858, Pin: 509208.
4. C.Lingappa, S/o: Mallappa, Age: 32 years, Occ: Artisan Gr-II 33/11 KV SS Krishna TSSPDCL Narayanpet, Emp: 5107786, R/o: H.No: 2-38, Maganoor, Makthal, Narayanpet Dist., Ph: 8639079564, Pin: 509208.
...OPPONENTS No: 1 to 4
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on **22-02-2025** for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a.m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
//BY ORDER OF THE SUB-REGISTRAR OF CHITS//
Counsel for Disputant
MOHAMMED.AVEZ, Advocate
H.No: 1-6-61/F, Palsab Gutta, Mahabubnagar,
(Cell: 9848234978).
Date: 10-02-2025

ఎన్నికలకు సన్నద్ధం కావాలి

- గద్వాల కలెక్టర్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న గద్వాల కలెక్టర్

గద్వాల, ఫిబ్రవరి 12 : గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల కోసం నియమించిన స్టేజ్-1, 2 ఆర్‌వోలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నదే తమ ప్రధాన లక్షమన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 255 గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణకు 255 మంది అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులది క్రియాశీలక పాత్ర ఉంటుందన్నారు. ఎన్నికల మార్గదర్శకాలను పాటిస్తు ఎలాంటి పొరబాట్లకు తావులేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని సూచించారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసుకోవడం, శిక్షణ కార్యక్రమాలు తదితర వాటిని అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం నామినేషన్ స్వీకరణ, పరిశీలన, ఉప సంహరణ, పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలన్నారు. అభ్యర్థులు, ప్రతిపాదకులు స్థానికతను ఓటరు జాబితా ద్వారా కచ్చితంగా నిర్ధారించాలని సూచించారు. జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికార యంత్రాగం సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగారావు, డీపీవో శ్యాంసుందర్, అధికారులు పాల్గొన్నారు.

'సైబర్' నిందితుల పట్టివేత

- రూ.4లక్షల నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం
- ఎస్పీ రావుల గిరిధర్

కేసు వివరాలను తెలుపుతున్న ఎస్పీ గిరిధర్‌రావు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 12 : ధని లోన్ యాప్ ద్వారా సైబర్ నేరాలకు పాల్పడిన కీలక నిందితులను పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి రూ.4లక్షల నగదు, 6సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. బుధవారం వనపర్తి పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడిస్తూ.. గోపాల్‌పేట మండలం పొల్కెపహాడ్ గ్రామానికి చెందిన కావలి శివుడి ఫోన్‌కి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి నీవు లోన్ పొందేందుకు అర్హుడవని చెప్పడంతో నాకు అవసరం లేదుకాని, మా బావమరిది వెంకటేశ్‌కు అవసరం ఉందని చెప్పగా, వెంకటేశ్ వివరాలన్నీ సైబర్ నేరగాళ్లు సేకరించి నీకు లోన్ మంజూరైందని అని చెప్పి ప్రాసెస్ చార్జీలు, ఇన్యురెన్స్, జీఎస్‌టీల పేరుతో విడుతల వారీగా మొత్తం రూ.31,135 పంపిస్తేనే, లోన్ డబ్బులు మీ అకౌంట్లో పడుతాయని చెప్పగా, దీంతో వెంకటేశ్ డబ్బులు ఫోన్‌పే ద్వారా పంపించాడు. ఎంతకీ డబ్బులు తిరిగి రాకపోయే సరికి అనుమానం వచ్చి సైబర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. అందులో 55 మంది సైబర్ నేరగాళ్లను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఏ1 గా ముడావత్ నరేశ్‌నాయక్, ఏ2గా వెంకటేశ్‌నాయక్, ఏ3 చందూనాయక్‌ను అరెస్టు చేసి గతంలో రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. బుధవారం పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు కాట్రాత్ వెంకటేశ్‌నాయక్ విచారించగా నేరం ఒప్పు కున్నట్లు తెలిపారు. ఢిల్లీ, పాట్నా తదితర రాష్ట్రాలకు చెందిన కుమార్‌యాదవ్, అంకిత్‌యాదవ్, రాహుల్ పాశ్యాన్, దీపక్‌కుమార్, సునీల్‌కుమార్, శంభూ, కార్తీక్, వివేక్‌లతో కలిసి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు నేరస్తులు చెప్పినట్లు, వాటాగా వచ్చిన డబ్బులు జల్సాలకు వాడుకొని, మరికొంత డబ్బును అప్పును ఇంటి అవసరాలకు ఖర్చు చేసినట్లు తెలిపారు. రూ.4లక్షల నగదు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. సమావేశంలో డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, రత్నం, సీఐలు కృష్ణ, ఎస్సై రవిప్రకాశ్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ దొంగకు జైలు శిక్ష

సెల్‌ఫోన్ దొంగిలించిన వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష విధించినట్లు వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు వనపర్తి బస్టాండ్‌లో ఆగస్టు 2014 ఏదుల మండల కేంద్రానికి బొక్కలయ్య వనపర్తి బస్టాండ్‌లో పడుకోగా, తెల్లవారుజామున 2 గంటల సమయంలో మేలుకరాగ ఫోన్ చూసుకోగా, కోడేరు మండలం పసుపుల గ్రామానికి చెందిన మల్లేశ్ ఫోన్ దొంగిలించి చూస్తుండగా, బాధితుడు ఫోన్ తనదని అతడితో గొడవపడ్డాడు. ఫోన్ ఇవ్వకపోవడంతో అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసునమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టగా, మల్లేశ్‌పై నేరం రుజువు కావడంతో అతడికి న్యాయమూర్తి శ్రీలత 6 నెలల జైలు శిక్ష విధించినట్లు డీఎస్పీ తెలిపారు.

నిలిచిపోనున్న పశు సంచార వాహన సేవలు

జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న 1962 పశు సంచార సిబ్బంది

కొత్తకోట, ఫిబ్రవరి 12 : కొన్ని నెలలుగా వేతనాలు అందక 1962 పశు సంచార సిబ్బంది ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. మూగ జీవాలకు సేవ చేసుకునే వీరు ఏ సమయంలోనైనా ముందుంటారు. అలాంటి సిబ్బందికి వేతనాలు సరిగ్గా ఇవ్వకపోవడం ఎంతో బాధకరమైన విషయం. నెలలు గడుస్తున్నా ప్రభుత్వం వీరికి జీతాలు ఇవ్వక ఎన్నో ఇబ్బందులకు గురిచేయడం గమనార్హం. చాలిచాలని జీతాలతో, అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియక అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం 1962 పశు సంచార వాహన సిబ్బందికి ఎంతో మేలు చేస్తుందని నమ్మి వారిని గెలుపించుకున్నా ఫలితం లేకపోయిందని వాపోయారు. ఎంత మంది అధికారంలోకి వచ్చిన మా బతులకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉందని వేదనపడ్డారు. ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోగా మాపై శీతకన్ను చూపిస్తుందని 1962 సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలలో నియోజక వర్గానికి ఒకటి చొప్పున మొత్తం 14 1962 పశు సంచార వాహనాలు ఉన్నాయి. వనపర్తి జిల్లాకు ఒక 1962 వాహనం ఉండగా అందులో పనిచేసే సిబ్బందికి సరిగ్గా జీతాలు అందక ఎన్నో అవస్థలకు గురవుతున్నారు. కుటుంబ పోషణ భారంగా మారుతుందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకున్న సిబ్బందికి నిరాశ మిగిల్చింది. ప్రభుత్వం మా సమస్యను వెంటనే పరిష్కరించాలని లేదంటే సమ్మెకు పూనుకుంటామని సిబ్బంది హెచ్చరించారు.

బీసీ రిజర్వేషన్ల తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న రాచాల యుగందర్ గౌడ్

గద్వాలఅర్బన్, ఫిబ్రవరి 12 : బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగందర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జోగుళాంబ గద్వాల జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన స్థానిక నాయకుడు రవీందర్‌గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరిచి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు చట్టపరమైన రిజర్వేషన్లు వచ్చేదాక, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయొద్దని కోరారు. సమావేశంలో జిల్లా బీసీ పొలిటికల్ జేఏసీ అధ్యక్షుడు నర్సింహాయాదవ్, రాష్ట్ర కార్యదర్శి వెంకటన్నగౌడ్ పాల్గొన్నారు.

సమగ్ర సర్వే నివేదికను బహిర్గతం చేయాలి

వనపర్తిటౌన్, ఫిబ్రవరి 12 : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే నివేదికను బహిర్గతం చేయాలని జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి అ రవింద్‌స్వామి అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏఏ కులాలు ఎంత జనాభా ఉన్నారో, ఆ కులాల ప్రకారం బహిర్గతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు రాము, లోకేశ్, బీచుపల్లి, రాకేశ్, నాగేంద్రం, ఛక్రీ తదితరులు ఉన్నారు.

జీతాల మంజూరులో ప్రభుత్వం విఫలం

కొత్తకోట, ఫిబ్రవరి12 : గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలను ప్రతి నెలా 1వ తేదీన వేస్తామని చెప్పిన తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంచాయతీ కార్మికులకు ఉద్యోగస్తులతోపాటుగా నెలలో మొదటి వారంలో వేతనాలను జమచేస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికీ ఫిబ్రవరి 12వ తేదీ గడుస్తున్నా నేటికి జనవరి నెల వేతనాల మాటే గతిలేదని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం అక్టోబర్ నెల నుంచి గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని, ఒకపక్క అధికారులు వేధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి నెలా గ్రామ పంచాయతీ కార్మికులకు వారి బ్యాంకు ఖాతాలోనే జీతాలను నేరుగా జమ చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని లేదంటే ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు బుజ్జన్న, గోపాల్, బాలరాజ్ పాల్గొన్నారు.

కేసు నమోదు

రేవల్లి, ఫిబ్రవరి 12 : మండలానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటనపై రేవల్లి పోలీస్ స్టేషన్ కేసునమోదు చేసినట్లు ఏఎస్సై మల్లయ్య తెలిపారు. ఆయన కథనం మేరకు రేవల్లి మండలంలోని కొంకలపల్లి గ్రామానికి చెందిన తులసి రాముడు(40) కొంకలపల్లిలో భార్య మమత కలిసి కూలీ పనులు చేస్తు జీవనం కొనసాగిస్తున్నారు. రాముడు ఈనెల 8న వనపర్తి వెళ్లి వస్తానని ఇంటి నుంచి వెళ్లిన ఆయన రాకపోవడంతో బంధువులు ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. భార్య మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

విద్యాభివృద్ధికి 15శాతం నిధులు కేటాయించాలి

గట్టు : తాసీల్దార్ సలీముద్దీన్‌కు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

గట్టు, ఫిబ్రవరి 12 : రాబోయే బడ్జెట్‌లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం 15శాతం బడ్జెట్‌ను కేటాయించాలని టాస్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టాస్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ సభ్యులు అశ్విని, స్పందన మాట్లాడుతూ బడ్జెట్‌లో సరియైన నిధులు కేటాయించకపోవడంవల్ల విద్యారంగం కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి బడ్జెట్‌ను పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం టాస్ కమిటీ సభ్యులు తాసీల్దార్ సలీముద్దీన్, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు గంగోత్రి, అఖిల, మల్లేశ్వరి, బేబీ శాలిని, లూసమ్మ పాల్గొన్నారు.

వడ్డేపల్లిలో..

వడ్డేపల్లి, ఫిబ్రవరి 12 : తెలంగాణ బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని కోరుతూ బుధవారం తెలంగాణ ఆడపిలల్ల సమానత్వ సమాఖ్య ఆధ్వర్యంలో తాసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా బాలికార్మికుల సంఖ్యను తగ్గించడంతోపాటు మధ్యాహ్న భోజనం సమస్యలను పట్టించుకోవాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి హన్మిరెడ్డి, టీఏఎస్ఎస్ మండల కమిటీ సభ్యులు శ్రీదేవి, వైష్ణవి, నందిని, ఇందు, ప్రవళిక, అనూష, మంజుల, రోజా, భీమేశ్వరి పాల్గొన్నారు.

సెంట్రల్ సర్వీసెస్ అధికారుల పర్యటన

మల్దకల్, ఫిబ్రవరి 12 : మండలంలోని శేషంపల్లి గ్రామంలో సెంట్రల్ సర్వీసెస్ అధికారులు బుధవారం పర్యటించారు. అలాగే వివిధ శాఖల పనితీరుపై ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. కేంద్ర అధికారుల బృందం (మినిస్టర్ ఆఫ్ హోమ్ ఆఫైర్స్) నుంచి వివిధ శాఖల సెక్షన్ అధికారులు దీపక్ వర్మ, అమిత్‌వర్మ, మహేశ్ లాల్, మయాంక్ రంజాన్ పాల్ పర్యటించి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను, రైతులు తమ వ్యవసాయ పొలంలో పెంచుతున్న పండ్ల తోటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎంపీవో రాజశేఖర్, ఏవో రాజశేఖర్, ఏఈవోలు, ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మటన్ సరఫరాకు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రమేశ్‌బాబు

గద్వాలఅర్బన్, ఫిబ్రవరి 12 : తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు మటన్ సరఫరా చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రమేశ్‌బాబు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని మైనార్టీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు మటన్ సరఫరా చేసేందుకు అర్హులైన సరఫరాదారుల నుంచి సీల్డ్ వేసిన దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు స్వీకరించి 17వ తేదీన అధికారికంగా వివరిస్తామన్నారు. పూర్తి వివరాలకు 7013032567 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

తాగునీటి సమస్య తీర్చాలి

పాన్‌గల్, ఫిబ్రవరి 12 : మండలంలోని కిష్టాపూర్, కిష్టాపూర్ తండాలో నెలకొన్న మిషన్ భగీరథ తాగునీటి సమస్యను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు వీరసాగర్, చంద్రూనాయక్ తెలిపారు. ఆయా గ్రామాల్లో నాలుగు రోజులుగా తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత్యంతరం లేక ప్రజలు వ్యవసాయ బోర్లు, చేతిపంపుల నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తాగునీటి విషయాన్ని మండల ఉన్నతాధికారులకు తెలిపినప్పటికీ ఫలితం లేదన్నారు. తాగునీటి సమస్య పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

స్కూల్ విజిట్ చేసిన ఎంఈవో

ధరూరు, ఫిబ్రవరి 12 : విద్యార్థుల అపార్ నెంబర్, బేస్‌లైన్, మిడ్‌లైన్ మార్కులను ఉపాధ్యాయులు ఎంట్రీ చేయాలని మండల విద్యాధికారి రవీంద్రబాబు అన్నారు. బుధవారం మండలంలోని యూపీఎస్ చిన్నపాడు, పెద్దపాడు గ్రామాల్లోని పాఠశాలలను ఆయన సందర్శించి విద్యార్థుల మార్కులు, ప్రతిభ, సామార్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులందరి అపార్ నెంబర్ జనరేట్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పంట వివరాలను నమోదు చేసుకోవాలి

పంట వివరాలను నమోదు చేస్తున్న అధికారులు

అయిజరూరల్, ఫిబ్రవరి 12 : ప్రతి రైతు యాసంగిలో సాగుచేసిన పంట వివరాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణాధికారి లోకరాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఈడిగోనిపల్లిలో క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు సాగు చేసిన పంట వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో తాము సాగు చేసిన పంట వివరాలను తప్పక నమోదు చేసుకోవాలని సూచించారు.

భక్తి ఉద్యమ మార్గదర్శి సంత్ రవిదాస్

వనపర్తిటౌన్, ఫిబ్రవరి 12 : భక్తి ఉద్యమ మార్గదర్శి సంత్ రవిదాస్ అని ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాశ్ అన్నారు. గురువారం పట్టణంలోని పాలిటెక్నిక్ ఆవరణలో బహుజన ప్రవక్త సంత్‌రవిదాస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కవి, పండితుడు గిరిరాజచారి, నర్సింహాశర్మ, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు నాగరాజు, బాలేమియా, రాధాకృష్ణ, వెంకటేశ్, తిరుపతయ్య, మద్దిలేటి, జగపతిరావు, రిటైర్డ్ తాసీల్దార్ యేసయ్య, రాములు, రమేశ్ పాల్గొన్నారు.

పదో పటాలంలో ఘనంగా స్పోర్ట్స్ మీట్



స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభిస్తున్న కమాండెంట్ సాంబయ్య

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 12 : మండలంలోని పదో పటాలంలో కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో బుధవారం బెటాలియన్ వార్షిక స్పోర్ట్స్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ స్పోర్ట్స్‌మీట్ వలన పదో పటాలంలో పండుగ వాతావరణం నెలకొందని, క్రీడలు మనిషికి మానసిక ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని, ఆటలు ఆడటం వల్ల ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా జీవిస్త